**ఇంటర్‌నెట్‌లో 'ఇంద్రప్రభ'**

www.indraprabha.com

వెబ్‌సైట్ ద్వారా చూడవచ్చు. ఆన్‌లైన్ ద్వారా ప్రకటనలను ఇచ్చేందుకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ 73864 93385

email :indraprabhaknr@gmail.com

నవతరం తెలుగు దినపత్రిక

# ఇంద్రప్రభ

నిజం మా ఆయుధం



## విలేకరులు కావలెను

ఇంద్రప్రభ దినపత్రిక తెలుగు రాష్ట్రాలల్లో, జిల్లాల్లో, మండలాల వారిగా, విలేకరులు కావలెను. ఆసక్తి గల అభ్యర్థులు, తెలుగు భాషా పరిజ్ఞానం కల్గి ఉండి, సామాజిక పరిసర ప్రాంతాలపై అవగాహన కల్గి ఉండి వాక్‌చాతుర్యం గల అభ్యర్థులకు విలేకరులుగా పనిచేయుటకు అవకాశం కల్పిస్తున్నాం

ఎడిటర్: బోనాల తిరుమల్ 73864 93385



: Published at karimnagar, Circulated in: Telangana    గురువారం 11-06-2026   సంపుటి : 15,   సంచిక :347    పేజీలు. 8,  వెల రూ. 3


# మహిళల ఆశీర్వాదంతో
# 2034 వరకు మీమే అధికారంలో -
# - సీఎం రేవంత్



తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, వారి ఆశీస్సులు, మద్దతుతో రాబోయే 2034 సంవత్సరం వరకు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అత్యంత ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్‌లపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత 45 నుండి 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో బీజేపీ ఒక్క మహిళనైనా తమ పార్టీ జాతీయ అధ్యక్షురాలిని చేసిందా? అని సీఎం ప్రశ్నించారు. అదేవిధంగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో తొలి ఐదేళ్ల పాలనలో ఒక్క ఆడబిడ్డకు కూడా మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించిందని, కనీసం పార్టీ అంతర్గత నాయకత్వంలోనూ మహిళలకు సరైన ప్రాధాన్యత కల్పించలేదని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. పాలనలో మహిళా భాగస్వామ్యం -- సంక్షేమ పథకాలే శ్రీరామరక్షతాము రాష్ట్రంలో అధికారం చేపట్టిన వెంటనే మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ కొండా సురేఖ, ధనసరి అనసూయ (సీతక్క)లకు మంత్రివర్గంలో కీలక పదవులు కేటాయించి, వారిని రాష్ట్ర పాలనలో ప్రత్యక్ష భాగస్వాములను చేశామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత బస్సు ప్రయాణం (మహాలక్ష్మి పథకం) వంటి విప్లవాత్మక నిర్ణయాల ద్వారా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వేలాది, లక్షలాది మంది ఆడబిడ్డలకు ఆర్థికంగా మరియు సామాజికంగా ఎంతో ప్రయోజనం చేకూరిందని ఆయన వివరించారు. మహిళల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ప్రవేశపెడుతున్న ప్రజా రంజక పథకాలు తమకు రక్షణగా నిలుస్తాయని, అందుకే మరో రెండు విడతలుగా 2034 వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే తెలంగాణను పరిపాలిస్తుందని పరేడ్ గ్రౌండ్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న
## బిజెపి నాయకులు



ఇంద్ర ప్రభ రాయికల్ జూన్ 10 రాయికల్ మండలం రామాజిపేట్ గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గంగమ్మ జాతర బోనాలు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణిఈ కార్యక్రమంలో ఆకుల మహేష్,దూరిశెట్టి మమత,గడ్డం మల్లరెడ్డి, వట్టిమర్ల శీను రవికిరణ్,ఎర్ర రెడ్డి,ఏనుగంటి నరేష్,తోకల నరేష్, ఆర్మూర్ రాజు ఇద్దం గంగారెడ్డి, బోయిని నరేందర్ మరియు గంగపుత్ర సంఘం కుల సభ్యులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కౌలు రైతు ఆత్మహత్య
### కౌలు చేసిన పొలం దగ్గరనే ఆత్మహత్య
### పంట దిగుబడి తగ్గిందని,
### పెట్టుబడి అప్పులు తీర్చేది ఎలా... అని బెంగ



ఇంద్ర ప్రభ రాయికల్ జూన్ 9 జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని మానాల పెద్ద దుబ్బయ్య (60) అనే కౌలు రైతు (దళిత రైతు) ఆత్మ హత్య చేసుకొని బలవన్మరణం చెందారు. కుటుంబీకులు, బుగ్గారం ఎస్సై జి.సతీష్ తెలిపిన వివరాల ప్రకారం మానాల పెద్ద దుబ్బయ్య ( 60 ) అనే దళిత రైతు వ్యవసాయం చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ జీవిస్తుంటారు. బుగ్గారం గ్రామానికి చెందిన పలువురు రైతుల భూములను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తుంటారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక, పంట దిగుబడి కూడా తగ్గి పోయి అప్పుల పాలయ్యాడు.అప్పటికే అప్పుల బాధలతో సతమతం అవుతున్న ఆయన ఈ ఏడాది వరి పంట దిగుబడి చాలా తక్కువగా వచ్చిందని, పంట పెట్టుబడి బాకీలు, భూ యజమానులకు కౌలు డబ్బులు కూడా ముట్టే పరిస్థితి లేదని బెంగ పెట్టుకున్నారు. గత నాలుగైదు రోజులుగా తీవ్ర మనస్థాపం చెంది, నీరసంగా ఉంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం జగిత్యాలకు పోయి వస్తానని ఇంట్లో వాళ్లకు చెప్పి ఇంటి నుండి బయలు దేరాడు. రాత్రి వరకు కూడా ఆయన ఇంటికి తిరిగి రాలేదు. సోమవారం రాత్రి అతని ఆచూకీ కోసం కుటుంబీకులు ఎంత వెతికినా ఫలితం లభించలేదు. మంగళ వారం ఉదయం బుగ్గారం శివారు, చందయ్యపల్లి రోడ్డులో అతను కౌలుకు చేసిన పంట పొలాల సమీపంలోనే విగత జీవిగా శవమై కనిపించాడు. వెంటనే బుగ్గారం పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై జి.సతీష్ ఆ స్థలానికి చేరుకొని శవాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ సభ్యులను, బంధువులను, గ్రామస్తులను విచారించారు. మృతుడి కుమారుడుమానాల లక్ష్మి నారాయణ పిర్యాదు మేరకు వ్యవసాయం ద్వారా వచ్చిన నష్టాలతో అప్పులు పేరుకుపోయాయని, మనస్థాపం చెంది మాకు ఎవరికీ చెప్పకుండా మా నాన్న ( మానాల పెద్ద దుబ్బయ్య) కౌలు చేసిన పొలాల వద్దకు వచ్చి గుర్తు తెలియని విష పదార్థాలను సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు పిర్యాదు చేశారని ఎస్సై తెలిపారు. వెంటనే పోలీసులుశవ పంచనామ నిర్వహించారు. జగిత్యాల ఏరియా ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం శవాన్ని తరలించారు. పోస్టు మార్టం అనంతరం లాంఛనాల ప్రకారం బుగ్గారంలో మానాల పెద్ద దుబ్బయ్య కు "అంతిమ యాత్ర" నిర్వహించి అంత్యక్రియలు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై జి.సతీష్ తెలిపారు. ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన రైతు మానాల పెద్ద దుబ్బయ్య కు భార్య, ఒక కుమారుడు, ముగ్గురు కూతుళ్ళు, మనుమలు, మనుమరాండ్లు ఉన్నారు.

## టి డి సి సి గోల్డ్ అప్రైజర్ గా
## నియమితులైన విశ్వకర్మ జిల్లా అధ్యక్షుడిని
## సన్మానించిన బిజెపి నాయకులు.



జన్నారం జూన్ 10 ఇంద్రప్రభ.మంచిర్యాల జిల్లా జన్నారం మండల అఖిల భారత విశ్వకర్మ సంఘమ్ జిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ ఇటీవల రాష్ట్ర సహకార టి డి సి సి బ్యాంకు గోల్డ్ అప్రైజర్అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన శ్రీరాముల గంగాధర్ ను బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు కార్యక్రమంలోబీజేపీ జన్నారం మండల అధ్యక్షులు మధుసూదన్ రావు పొనకల్ ఉపసర్పంచ్ అప్పాల జలపతి మాజీ మండలఅధ్యక్షులు గోలి చందు ఎస్ టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి బద్రీనాయక్ రమేష్ గౌడ్ టౌన్ అధ్యక్షులు రాజారావు ప్రహ్లాద్ సంతోష్ కనకయ్య తిరుపతి బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సభ

ఇంద్ర ప్రభ పెగడపల్లి జూన్ 10 ప్రజా పాలన ప్రగతి నివేదిక లో భాగంగా బుధవారం రోజున రాములపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ అమెరిశెట్టి లక్ష్మీనారాయణ అధ్యక్షతన గ్రామ సభ సమావేశం నిర్వహించి గ్రామంలో పలు సమస్యల పై చర్చించ నైనది ఇట్టి సమావేశం లో పంచాయతీ కార్యదర్శి స్వప్న ఉప సర్పంచ్ బాదినేని మధుకర్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచాలి
### కలెక్టర్ చిత్రా మిశ్రా చొప్పదండి, గంగాధర తహసీల్దార్ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీ -
### - పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష



గంగాధర, జూన్ 10 (ఇంద్ర ప్రభ ) : పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన రైతులు, భూస్వాములకు త్వరితగతిన న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డితో కలిసి చొప్పదండి, గంగాధర తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, సాదాబైనామా దరఖాస్తుల పరిశీలన పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత ఫైళ్లు, రికార్డులు, దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారంలో జాప్యానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. సీసీఎల్ఏ మార్గదర్శకాల మేరకు ప్రతి దరఖాస్తును, దానికి సంబంధించిన రికార్డులు మరియు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన వాటిని ఎటువంటి ఆలస్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు. రైతులు, ప్రజలు తమ భూ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయి ధ్రువీకరణ ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహిస్తూ, పెండింగ్ కేసులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుకు నిర్దిష్ట గడువులో పరిష్కారం చూపేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో అందించడంలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్న కలెక్టర్, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ప్రజలకు అనుకూలమైన, స్నేహపూర్వక వాతావరణంలో సాదాబైనామా దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ కొనసాగాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పని చేయాలని స్పష్టం చేశారు. సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని, అర్హులైన లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో కలెక్టరేట్ డీ సూపరింటెండెంట్ మొబిన్, చొప్పదండి తహసీల్దార్ నవీన్ కుమార్, గంగాధర తహసీల్దార్ రజితతో పాటు రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు 200 రోజుల పనిదినాలు కల్పించాలి
## : జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

రాజన్నసిరిసిల్ల జిల్లా, జూన్ 10,ఇంద్రప్రభ : గ్రామీణ ప్రాంతాల్లో దుర్భర జీవితాలు గడుపుతున్న వ్యవసాయ కూలీలకు ఏడాదికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, ఉపాధి హామీ పని ప్రదేశాల్లో రెండుసార్లు ఫోటోలు తీసే విధానాన్ని (వీబీజీ రాంజీ యాప్/కొత్త విధానాన్ని) వెంటనే రద్దు చేసి, పాత పద్ధతిలోనే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది.బోయిన్‌పల్లి మండలం,రత్నంపేట గ్రామంలో..బుధవారం రోజున వ్యవసాయ, ఉపాధి హామీ కూలీల ఆధ్వర్యంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం 3వ మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీ ఆదివారం నాడు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఆఫీస్ పక్కన ఉన్న చేనేత వస్త్ర భవన్‌లో... నిర్వహించబోయే జిల్లా మహాసభలను వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అట్టడుగు వర్గాల సమస్యల పరిష్కారం కోసమే ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గురిజాల శ్రీధర్‌తో పాటు రత్నంపేట గ్రామ వ్యవసాయ, ఉపాధి హామీ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలే బలం

## రాజపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిక

## --ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ జూన్ 10 ఇంద్రప్రభ:హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం, ూ×= ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించడం, అలాగే దీూాల బాధ్యతలు, విధులపై స్పష్టత తీసుకురావడం లక్ష్యంగా సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, సర్పంచ్ అభ్యర్థులు, కౌన్సిలర్ అభ్యర్థులతో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామాలు, వార్డుల స్థాయిలో విస్తృతంగా నిర్వహించి ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. అలాగే ూ×= ఓటరు నమోదు ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా కృషి చేయాలని కోరారు. బూత్ స్థాయిలో దీూాలు చురుకుగా పనిచేసి ఓటరు జాబితాల సవరణ, పరిశీలన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, సర్పంచ్ అభ్యర్థులు, కౌన్సిలర్ అభ్యర్థులకు పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అదేవిధంగా 2026 జూన్ 12న వీూ= గార్డెన్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు, ూ×= ఓటరు నమోదు మరియు దీూా అవగాహన కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి. హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్ అభ్యర్థులు, కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.హుజురాబాద్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ జెండా కింద ఏకమవుతున్న ప్రజానాయకులు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేసిన కాంగ్రెస్, బీజేపీ నాయకులుహుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వం, బీఆర్ఎస్ పార్టీ ప్రజా సంక్షేమ విధానాల పట్ల ఆకర్షితులై రాజపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాజపల్లి గ్రామ సర్పంచ్ కటుకూరి మల్లారెడ్డి, జూపాక సింగిల్ విండో చైర్మన్ అలుమల్ల శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దీజీూ ఉప సర్పంచ్ శనిగరం అయిలయ్య, వార్డు సభ్యులు ఈర్ల రాజు (బీజేపీ బూత్ అధ్యక్షుడు), ఈర్ల ప్రవీణ్, మునిగాల పోచయ్య, శనిగరపు సమ్మయ్య, నోముల కరుణాకర్, పత్తి శ్రీనివాస్ రెడ్డి, శనిగరపు రవి, కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షుడు ఎండి రమీజ్, రాజపల్లి సోషల్ మీడియా కాంగ్రెస్ ఇంచార్జ్ చెవుల సాయి కుమార్ తదితరులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి గ్రామ గ్రామాన విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు. ప్రజల కోసం నిరంతరం పోరాడే పార్టీగా బీఆర్ఎస్ నిలుస్తోందని, హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం





మరింత శక్తివంతంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. పార్టీలో చేరిన నాయకులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే, వారి చేరికతో రాజపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని, గ్రామ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట, వీర్నపల్లి మండలాల్లో 'జీరో' ప్రమాదాలు..


## పట్టణంలో రోడ్డు భద్రత, డ్రగ్స్ నిర్మూలనపై భారీ ర్యాలీ: ఎస్పీ మహేష్ బి. గితే...



రాజన్నసిరిసిల్ల జిల్లా, జూన్ 10,ఇంద్రప్రభ :రోడ్డు భద్రతా నియమాలపై ప్రజల్లో పెరుగుతున్న అవగాహన సత్ఫలితాలను ఇస్తోందని, సిరిసిల్ల సబ్-డివిజన్ పరిధిలో.. గత రెండు నెలల్లో రోడ్డు ప్రమాదాలు 42 శాతం తగ్గుముఖం పట్టాయని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో... జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రత, మత్తు పదార్థాల నిర్మూలనపై భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు సాగిన ఈ ర్యాలీలో యువత, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా విస్తృతంగా చేపట్టిన అవగాహన కార్యక్రమాల వల్లే ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. ముఖ్యంగా ఇల్లంతకుంట, వీర్నపల్లి మండలాల్లో ఒక్క ప్రమాదం కూడా నమోదు కాకపోవడం ప్రజల బాధ్యతకు నిదర్శనమని అభినందించారు. గ్రామాల్లో రోడ్డు భద్రతా సమస్యలను గుర్తించి, పరిష్కరించేందుకు 'గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు' కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, హెల్మెట్ లేకపోవడం, రాంగ్ రూట్ ప్రయాణం, మైనర్ డ్రైవింగ్ వల్లే 80 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్పీ వివరించారు.వాహనదారులు ఈ ఐదు నియమాలను పాటిస్తే, ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చన్నారు. ప్రమాద స్థలంలో ఇటీవల దెబ్బతిన్న వాహనాలను ప్రదర్శించి, అవి ఏ ఏ కారణాల వల్ల ప్రమాదానికి గురయ్యాయో ప్రజలకు కళ్ళకు కట్టినట్లు వివరించారు. అనంతరం వాహనదారులకు, యువతకు హెల్మెట్లను పంపిణీ చేశారు.రోడ్డు ప్రమాదంలో...గాయపడిన వారిని 'గోల్డెన్ అవర్' మొదటి గంటలో ఆసుపత్రికి చేర్చి, ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం రూ. 25,000 నగదు ప్రోత్సాహకం అందిస్తుందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఇలాంటివి రెండు దరఖాస్తులు రాగా, వాటిని కలెక్టర్‌కు పంపినట్లు చెప్పారు. కార్యక్రమం ముగింపులో డ్రగ్స్ నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థులు, క్రీడాకారులు, ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, సీఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, ఎస్ఐలు నాగరాజు, ఉపేందర్, ఎంవీఐ వంశీధర్, ఏఎంవీఐ పృథ్వీరాజ్ వర్మ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ కర్రసాము శిక్షణలో...

## కోనరావుపేట కోచ్ ఎం. శ్రీనివాస్ కు విశేష ప్రతిభ అవార్డు



రాజన్నసిరిసిల్ల జిల్లా, జూన్ 10,ఇంద్రప్రభ : ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు సింహపురి నగరంలో... నిర్వహించిన జాతీయ స్థాయి కర్రసాము శిక్షణా శిబిరం, సెమినార్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం,సుద్దాల గ్రామానికి చెందిన సన్ రైజ్ తైక్వాండో సెక్రటరీ, కోచ్ ఎం. శ్రీనివాస్ అత్యంత ప్రతిభ అవార్డును కైవసం చేసుకున్నారు.కర్రసాము ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో... ఈ నెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించిన ఈ జాతీయ స్థాయి క్యాంపులో ఆయన పాల్గొని, తన అద్భుతమైన ప్రతిభను చాటారు.ఈ సందర్భంగా కర్రసాము ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ, మాస్టర్ శ్రీనివాస్ చేతుల మీదుగా ఎం. శ్రీనివాస్ జాతీయ స్థాయి ప్రశంసా పత్రాన్ని, సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు రాజేందర్ మాస్టర్, మాస్టర్ రమేష్, దశరథం, అరవింద్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తెచ్చిన కోచ్ ఎం. శ్రీనివాస్‌ను తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి సంతోష్ ప్రత్యేకంగా అభినందించారు.

# కొండాపూర్ గ్రామంలో

## పోచమ్మ తల్లి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహణ

## డా" బి ఆర్ యువజన సంఘము ఆధ్వర్యంలో



ఇంద్రప్రభ న్యూస్ జూన్ 10 జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఈరోజు పోచమ్మ తల్లి బోనాల జాతర భక్తిశ్రద్ధలతో సంప్రదాయ పద్ధతులతో ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగురంగు చీరాలు ధరించి తలపై అలంకరించిన బోనాలను మోసుకుంటు ఆలయానికి డప్పు వాయిద్యాలతో చిన్నారులు, ఆడపడుచులు, యువత డా" బి ఆర్ యువజన సంఘము సభ్యులు భక్తి భావంతో వైభవంగా తీసుకువచ్చిన బోనాలు అమ్మవారికీ సమర్పించారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరం

## వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



చెన్నూర్ ఇంద్రప్రభ జూన్ 10: చెన్నూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 12/06/2026 శుక్రవారం రోజున సాయిరాం ఫంక్షన్ హాల్లో జరగబోయే ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం వాల్పోస్టర్ను చెన్నూరు పట్టణ సీఐ బాన్సిలాల్ ఆవిష్కరించడం జరిగింది.,ఈ సందర్భంగా చెన్నూరు పట్టణ సీఐ చెన్నూరు పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.,ఈ కార్యక్రమంలో చెన్నూరు లయన్స్ క్లబ్ కోశాధికారి లయన్ నిమ్మల సాగర్, లయన్ ఎన్నం సతీష్ కుమార్, సామాజిక కార్యకర్త రావుల మధుకర్ పాల్గొనడం జరిగింది.

# చెరువులో... 'మట్టి' మాఫియా....

## చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం..

## రైతులకు నిబంధనల కొరడా.. కాంట్రాక్టర్లకు కాసుల వర్షం

## ::సిపిఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ ఆగ్రహం



రాజన్నసిరిసిల్ల జిల్లా, జూన్ 10,ఇంద్రప్రభ : బోయినపల్లి మండలం, విలాసాగర్ చెరువులో.. మట్టి మాఫియా మళ్లీ పెట్రేగిపోతోంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా చెరువు గర్భాన్ని తవ్వేస్తున్నారు. పర్మిషన్ ఇచ్చిన లారీల కంటే రెట్టింపు సంఖ్యలో అనాధికారిక లారీలను రంగంలోకి దించి, దొరికినంత దోచుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా ఇరిగేషన్ శాఖ, స్థానిక అధికార యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహించడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనల ప్రకారం మట్టి తవ్వకాలు జరిగే ప్రాంతంలో.. ఇరిగేషన్ లేదా రెవెన్యూ శాఖకు చెందిన కనీస స్థాయి అధికారులు ఉండి పర్యవేక్షించాలి. కానీ విలాసాగర్ చెరువు వద్ద కనీసం చూసే నాథుడే కరువయ్యాడు. అధికారుల ఈ ఉదాసీనతను ఆసరాగా చేసుకొని, కాంట్రాక్టర్లు అడ్డగోలుగా మట్టిని తోడేస్తున్నారు. ఒకపక్క జిల్లా స్థాయి ఉన్నతాధికారులు మొరం, ఇసుక, చెరువు మట్టి తవ్వకాలకు అనుమతులు లేవని చెబుతుంటే.. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు మాత్రం అంతర్గతంగా కాంట్రాక్టర్లకు దగ్గరుండి మార్గం సుగమం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సొంత పొలాలకు మట్టిని తరలించుకుందామని ఏ చిన్న, సన్నకారు రైతు చెరువు వద్దకు వచ్చినా... వందల నిబంధనలు చూపిస్తూ అడ్డుకునే అధికారులు, కాంట్రాక్టర్ల అక్రమ దందాకు మాత్రం ఎందుకు ఎర్రతివాసి వేస్తున్నారని స్థానిక రైతాంగం మండిపడుతోంది. కాంట్రాక్టర్ల లారీల రాకపోకలతో గ్రామీణ రోడ్లు కూడా ధ్వంసమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల సంపద అయిన చెరువు మట్టిని కాపాడటంలో... అధికారులు విఫలమయ్యారని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రోజున ఆయన పత్రికా ముఖంగా మాట్లాడుతూ.. విలువైన మట్టిని కాంట్రాక్టర్ల పరం చేయకుండా, స్థానిక రైతాంగానికి ఉపయోగపడేలా చూడాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు ఇప్పటికైనా నిద్ర మత్తు వీడి, విలాసాగర్ చెరువులో జరుగుతున్న మట్టి మాఫియా ఆగడాలకు తక్షణమే అడ్డుకట్ట వేయాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన పోరాటాలు ఉధృతం చేస్తామని శ్రీధర్ హెచ్చరించారు.

# తల్లి మరణించిన ముగ్గురు చిన్నారుల చదువు

## బాధ్యత తీసుకున్న అమల విజయ్ దంపతులు.......



ఇంద్రప్రభ మద్దూర్ మండలం లోని నరసాయపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ అనారోగ్య కారణాలవల్ల మరణించడం, తండ్రి పట్టించుకోకపోవడం వల్ల అనారోగ్యంతో ఉన్న నానమ్మకు 7,5,3,సంవత్సరాలు కలిగిన పిల్లల పోషణ ఇబ్బందిగా మారడం,.. ఉండడానికి వారికి చిన్న పూరి గుడిసె మాత్రమే ఉండడం గమనించిన సంఘ సేవకులు అందే విజయ్ కుమార్ దంపతులు హైదరాబాదులో ఉన్న స్కూల్లో చేర్పించి వారికి హాస్టల్ వసతిని కూడా కల్పించడం జరిగింది.వారి అవసరాలు చదువు పూర్తి బాధ్యతను తామే తీసుకుంటామని వారు తెలిపారు.వారితో పాటు,కుమార్,ప్రభాకర్,శామ్యూల్ ఓనేసిము లు ఉన్నారు.

# రౌడీషీటర్లతో మొక్కలు నాటించిన పోలీసులు

## హరితహారం కార్యక్రమంలో భాగస్వాములైన రౌడీషీటర్లు

## -- పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సూచన



గంగాధర, జూన్ 10 ( ఇంద్ర ప్రభ ) : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని గంగాధర పోలీసులు పిలుపునిచ్చారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం గంగాధర పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీషీటర్లతో కలిసి పోలీసులు మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు హాజరైన రౌడీషీటర్లతో వివిధ రకాల మొక్కలను నాటించి, వాటి సంరక్షణపై అవగాహన కల్పించారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పర్యావరణ పరిరక్షణ వంటి సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పోలీసులు సూచించారు. మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. నాటిన మొక్కలను సంరక్షించి వాటిని చెట్లుగా తీర్చిదిద్దే బాధ్యతను కూడా తీసుకోవాలని రౌడీషీటర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో గంగాధర పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పరిపాలన

## 12 సంవత్సరాల విజవంతంగా పూర్తి అయినా సందర్భంగా

## ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన బీజేపీ పార్టీ

## మండల శాఖ ఆధ్వర్యంలో

ఇంద్రప్రభ న్యూస్ జూన్ 10 జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల నాయకులు మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు, భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల విజయవంతమైన పరిపాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా, దేశం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్లి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ మేడిపల్లి మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక అర్చన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి దూరదృష్టి నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై విశిష్ట స్థానం సంపాదించిందని, పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమం కోసం అనేక అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని పేర్కొన్నారు. దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల బీజేపీ ముఖ్య నాయకులు, పదాధికారులు, శక్తి కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లు, బూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, మోదీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ప్రభావంతో వ్యవసాయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

ఇంద్ర ప్రభ రాయికల్ జూన్ 10 రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో రైతు వేదిక ప్రాంగణంలో ఈరోజు ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగింది ఇందులో ముఖ్యంగా ఈ సీజన్ కు సంబంధించి ఎన్నికల్లో ప్రభావంతో వ్యవసాయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆ వివరించడం జరిగింది యొక్క సభకు ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్ గారు హాజరు కావడం జరిగింది. ముఖ్యంగా వానకాలం సృజన 2026 27 కు గాను వెల్లిన ప్రభావంతో జూన్లో తక్కువ వర్షపాతం నమోదయ అవకాశం ఉన్నందున రైతు సోదరులు ముందుగా గమనించి వారి యొక్క పంట ప్రణాళికను సరి చేసుకోవాల్సిందిగా ఈ యొక్క సమావేశంలో చెప్పడం జరిగింది దాంతోపాటు పంటల మార్పిడి వల్ల జరిగే ప్రయోజనాలు మరియు వరి కోయగాళ్లు కాల్చిపెట్టి కాల్చివేయడం దాని వల్ల జరిగే అనర్థాలు ఏంటిది అనే వివరాలు రైతులకు చెప్పడం జరిగింది.

ఈ సీజన్ నుండి రైతులకు ఆ పంటలకు అందించవలసిన ప్రధాన పోషకమైనటువంటి యూరియాను యూరియా బుకింగ్ యాప్ ద్వారా బుక్ చేసుకుని రైతులు సంబంధిత డీలర్ల దగ్గర కొనుగోలు చేసుకోవాలని కోరడం జరిగింది. ముఖ్యంగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకొని రైతులు ఎవరైతే ఉన్నారో వారు వెంటనే సంబంధిత క్లస్టర్ ఏఈఓ గారిని కలిసి సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్ చేసుకోవాలని చెప్పడం జరిగింది ఒకేలా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకొనందువల్ల చేసుకోనందువల్ల మనకు భవిష్యత్తులో యూరియా కొనుగోలు చేయడం సాధ్యపడదు ఎందుకంటే ఒక ఫార్మర్ రిజిస్ట్ చేసుకున్న రైతులకు మాత్రమే యూరియా బుకింగ్ ద్వారా ఆ బుక్ చేసుకుని వెసులుబాటు ఉంది. లేనిచో ఆ రైతులు ఇబ్బందులు వాడే అవకాశం ఉన్నందువల్ల మండల రైతాంగాన్ని కోరేది ఏమనగా వారందరూ ఫార్మర్ రిజిస్ట్రీ సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర




చేసుకోవాలని ఈ సభ ముఖంగా చెప్పడం జరిగింది.

యొక్క కార్యక్రమానికి అల్లీపూర్ గ్రామ సర్పంచ్ అంబారీ గౌతమి వెంకటేష్ పిఎసిఎస్ చైర్మన్ రాజలింగం ఎపిఓ చైర్మన్ డాక్టర్ సుప్రియ వివిధ గ్రామ ప్రజలు రైతు సోదరులు అందరు పాల్గొనడం జరిగింది ఎంఏఓ ముకేశ్ ఏఈఓ రమ్య పంచాయతీ సెక్రెటరీ శేఖర్ అందరు పాల్గొనడం జరిగింది

## ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించిన ఉద్యాన శాఖ అధికారిని. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరించిన సహజ.



జన్నారం జూన్ 10 ఇంద్రప్రభ బుధవారం జన్నారం మండలంలోని రాంపూర్,ధర్మారం కిష్టాపూర్ జన్నారం మండల రైతులకు మంచిర్యాల జిల్లా సమీపంలో ఆయిల్ పామ్ తోటలను సందర్శించారు పంటలపై క్షేత్రాస్థాయిలో సందర్శించి పంటలో వచ్చే మెలకువలు సస్యరక్షణ తోటల్లో సమగ్ర పంట యాజమాన్య పద్ధతులపై ఉద్యానశాఖ అధికారినీ కె.సహజవివరించారు రైతులు వివిధ దశలు చీడపీడల్లో సస్యరక్షణ చర్యలను వివరించారు అనంతరం ఉద్యాన పంటల్లో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సబ్సిడీల వివరాలను రైతులకు వివరించారు కార్యక్రమం లో మాట్రిక్స్ ఆయిల్ పామ్ కంపెనీ సి ఈ ఓ ఉదయ్ కుమార్ ,మల్లేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల లో హ్యాపీ స్కూల్ ప్రారంభం.

### - చిన్నారుల సమగ్ర వికాసమే లక్ష్యం



కోరుట్ల,(ఇంద్రప్రభ),జూన్,(10) కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్లో ఏర్పాటు చేసిన హ్యాపీ స్కూల్ (ఫౌండేషనల్ లెర్నింగ్ ల్యాబ్) ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ హాజరై పాఠశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, చిన్నారుల సమగ్ర వికాసానికి ఇలాంటి వినూత్న విద్యాసంస్థలు ఎంతో అవసరమని తెలిపారు.పిల్లలలో సృజనాత్మకత, ఆలోచనా శక్తి, భాషా నైపుణ్యాలు, సామాజిక విలువలు, శారీరక వికాసం వంటి అంశాల అభివృద్ధికి హ్యాపీ స్కూల్ చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.హ్యాపీ స్కూల్లో సంప్రదాయ బోధనకు భిన్నంగా ప్రాక్టికల్ టీచింగ్,యాక్టివిటీ ఆధారిత అభ్యాసం,హోలిస్టిక్ డెవలప్మెంట్, ఎన్రిచ్డ్ ల్యాబ్, ఆధునిక ప్లే ఏరియా, జాలీ ఫోనిక్స్, సీపీఏ మ్యాథ్స్ విధానం వంటి ప్రత్యేక కార్యక్రమాల ద్వారా పిల్లలకు అనుభవాత్మక విద్య అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అలాగే ప్రతి చిన్నారిలో మంచి అలవాట్లు,నాయకత్వ లక్షణాలు,ఆత్మవిశ్వాసంజీవిత నైపుణ్యాలను పెంపొందించేలా ప్రత్యేక కార్యాచరణలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లు తోట గంగాధర్,గుగులోత్ శ్రీకాంత్,పొట్ట సురేందర్,చిట్యాల లక్ష్మణ్, ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి ఉప్పులూటి రాఘవులు,బురుగు రామస్వామి,రిటైర్మెంట్ టీచర్స్ రాజోజి భూమయ్య పలువురు తల్లిదండ్రులు విద్యాభిమానులు పాల్గొన్నారు.అనంతరం కార్యక్రమానికి హాజరైన అతిథులకు కరస్పాండెంట్ జక్కం తాజ్, ప్రిన్సిపాల్ రాచబత్తుల సంతోష్ ఉపాధ్యాయ బృందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత.

### జన్నారంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం.

### పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్.

జన్నారం జూన్ 10 ఇంద్రప్రభ. ప్రజా పాలన ప్రగతి అప్రణాళిక పర్యావరణ పరిరక్షణ కార్యక్రమానికి నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వెదురు బొంగులతో తయారు చేసిన పలు వస్తువులను కలాకృత్యాలను పరిశీలించి అవి తయారు చేసినవారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫారెస్ట్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కవ్వాల్ వెదురు ఉత్పత్తులు మరియు శిక్షణ కేంద్రం ను నిరుద్యోగులు ఉపయోగించుకొని జీవనోపాధి పొందాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు అలాగే ప్రభుత్వ భవనాలకు ఇసుక అందేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ఇందన్ పెల్లి ఎఫ్ ఆర్ ఓ కార్యాలయ ఆవరణలో చెట్లను నాటారు. చెట్లను కాపాడితేనే అది మనల్ని కాపాడతాయని అన్నారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదంతో ప్రతి గ్రామంలో సర్పంచులు చెట్లు నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎఫ్డిఓ రామ్మోహన్ మండల కాంగ్రెస్ నాయకులు అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమన్న చొరవతో

### నిధుల మంజూరు -- గ్రామ ప్రజల హర్షం




గంగాధర, జూన్ 10 (ఇంద్ర ప్రభ ) : చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ గంగాధర మండలం అచంపల్లి గ్రామంలో కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవడంతో గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు బుధవారం అచంపల్లి గ్రామంలో కల్వర్టు నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆరే తేజశ్రీ రాజశేఖర్, ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మాజీ సర్పంచ్ పురమళ్ళ మనోహర్ తదితరులు పాల్గొని భూమిపూజ నిర్వహించారు.

## గంగమ్మ జాతర బోనాలు



ఇంద్ర ప్రభ రాయికల్ జూన్ 10జగిత్యాల పట్టణంలోని వాణినగర్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గంగమ్మ జాతర బోనాలు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ ఐతీ. బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో ఆముదరాజు,గదాసు రాజేందర్, పవన్ సింగ్, ఇట్యాల రాము, రవి తేజ,చిట్యాల రమేష్, నారపాక అశోక్, కశెట్టి తిరుపతి, బద్దెల గంగరాజు,బోగ నరేష్ గంగపుత్ర సంఘ సభ్యులు మహిళలు పాల్గొన్నారు

## బోర్ వెల్ మోటార్ మంజూరు కై వినతి



ఇంద్ర ప్రభ రాయికల్ జూన్ 10రాయికల్ మండలం రాజనగర్ లో ముదిరాజ్ కులానికి చెందిన జైనపురం వారు పెద్దమ్మ గుడిలో బోర్ మోటార్ కావాలని ఈ రోజు గ్రామ సర్పంచ్ భారతపు రాజేష్ ఆధ్వర్యంలో యం యల్ఏ సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు మీాా గారు బోర్ మోటార్ మంజూరు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దమనుషులు పాల్గొన్నారు

## బిజెపి ప్రత్యేక పూజలు



ఇంద్ర ప్రభ రాయికల్ జూన్ 10 భారత ప్రధాని నరేంద్ర మోడి నేటితో 4399 రోజులు ఏకధాటిగా మూడుసార్లు ప్రధానమంత్రిగా రెండుసార్లు ముఖ్యమంత్రిగా నిరంతరం ప్రజల కొరకు పాటుపడి ఏ ఒక్కరోజు సెలవు అనేది లేకుండా ప్రజల సంక్షేమం, దేశ క్షేమం కోరే నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో ఉండాలని ఈరోజు కొత్తపేట నాగాలయం లో భారతీయ జనతా పార్టీ రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చన చేయించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ప్రజాసేవ ధ్యేయంగా ప్రపంచ దేశాలలో భారతదేశానికి ఒక స్థాయి తెచ్చినటువంటి గొప్ప మహనీయుడు. స్వాతంత్రం తరువాత అత్యధిక సార్లు ప్రధానిగా సేవలు చేసినటువంటి మొదటి వ్యక్తిగా, ప్రపంచ దేశాలకు మార్గదర్శకుడిగా ఉన్న నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి , బిజెపి మండల అధ్యక్షులు ఆకుల మహేష్ , ప్రధాన కార్యదర్శి బండారి సాయిరాజ్, ఉపాధ్యక్షులు వట్టిమల్ల శ్రీనివాస్, ఉపసర్పంచ్ తునికి రంజిత్, నాయకులు చందన వేణి గంగాధర్, పుల్ల కిషన్, లింగాల రమేష్, చిలువేరి రామస్వామి, కడ శ్రీధర్, మర్యాద సత్యనారాయణ, గోనె నరేష్, జవాజి నరేష్, తోట దీపక్, ఆలు పట్ల లక్ష్మీనరసయ్య, తోట రాహుల్, బడుగుల హరీష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ.



కోరుట్ల,(ఇంద్రప్రభ),జూన్,(10) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని (25)వ వార్డులో స్థానిక కౌన్సిలర్ కలాల రాధ సాయిచంద్ ఆధ్వర్యంలో పద్మశాలి సంఘ భవనంలో బుధవారం వార్డు సభ నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రాధ సాయిచంద్ మాట్లాడుతా వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మున్సిపాల్ అధికారులతో కలిసి (25)ఇరవై ఐదవ వార్డు కౌన్సిలర్ మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ సిబ్బశీది,వార్డు మహిళలు,ప్రజలు,పాల్గొన్నారు

## వార్డు సభ

ఇంద్ర ప్రభ రాయికల్ జూన్ 10 తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా బుధవారం 10వ వార్డులో వార్డు సభ నిర్వహించారు . ప్రత్యేక వార్డు సభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి. మరియు ప్రవేశపెట్టబోయే సంక్షేమ పథకాల గురించి చదివి వినిపించడం జరిగింది మరియు అర్హులకు బతుకమ్మ చీరలు పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మచ్చ గంగ లక్ష్మి గారు మరియు మున్సిపల్ కమిషనర్ మనోహర్ గారు వార్డ్ ఆఫీసర్ ప్రత్యూష, మహిళా సంఘం ర్.పి అనూష మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



Printed, Published and owned by: BONALA RAMADEVI, Printed at: INDHRA PRABHA Printers, H.No: 5-99, ALGUNOOR, mdl : THIMMAPUR, Dist : KARIMNAGAR,
Published From : 9-9-129/2, Ramnagar, KARIMNAGAR. 505002, (Telangana), APTEL\2011\37901, Editor : BONALA THIRUMAL,Cell: 7386493385, Email : indraprabhaknr@gmail.com,